

https://www.sreechakranews.com


# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 300 | కర్నూలు | మంగళవారం, 12 మార్చి 2024

పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## దేశ సాంకేతిక విప్లవంలో..
# మహిళలే కీలకం

- మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత
- స్వశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ
- మరోమారు తమదే అధికారమని ధీమా



**న్యూఢిల్లీ, మార్చి11(శ్రీచక్ర) :**

భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఢిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు.

2

# అభివృద్ధికి నిదర్శనం..
# పులివెందుల పట్టణం..

- రూ.861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలు
- ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి జగన్



**పులివెందుల, మార్చి 11 (శ్రీచక్ర) :**

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై జనం ముందు సగర్వంగా పేర్కొన్నారు. ఒక్క రోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డి.. సోమవారం పులివెందుల పట్టణ, నియోజకవర్గ పరిధిలో రూ. 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన పలు నిర్మాణాల వివరాలు..ఇలావున్నాయి. రూ. 500 కోట్ల నాబార్డ్, ఆర్.ఐ.డి.ఎఫ్-37 నిధులు వెచ్చించి.. అధునాతన వసతులతో నూతనంగా నిర్మనించిన డా. వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ (జిజిహెచ్) భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో ప్రతి ఏడాది 150 మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్ తో మొత్తం 750 మంది విద్యార్థులు, 627 పడకల కేపాసిటీతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది.



2

## స్విమ్స్ ఆసుపత్రిలో..
# 479 నర్స్ పోస్టుల భర్తీ

- టిటిడి విద్యాసంస్థల్లో నేరుగా హాస్టల్ వసతి
- రూ. 1.88 కోట్లతో పిఏసీ అభివృద్ధి పనులకు నిధులు
- రూ.14 కోట్లతో ఉద్యోగస్థుల ససతి సముదాయాల అభివృద్ధి
- టిటిడి బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు




**తిరుమల, మార్చి 11 (శ్రీచక్ర) :**

తిరుమలలో సమావేశమైన టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. స్విమ్స్ ఆసుపత్రిలో 479 నర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. టీటీడీ విద్యాసంస్థల్లో ఎలాంటి సిపార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు చేయబోతోంది. నూతన హాస్టల్ భవన నిర్మాణాలకు పాలకమండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలో 2014 ఏడాదిని కట్ ఆఫ్ ఇయర్‌గా పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై ప్రభుత్వాన్ని కోరేందుకు తీర్మానం చేశారు. కోర్టు చిక్కులు లేకుండా ప్రక్రియను పూర్తి చేసేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. రూ. 1.88 కోట్లతో పిఏసీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించింది టీటీడీ పాలకమండలి. రూ. 1.50 కోట్లతో మిగిలిన ఔటర్ ఫెన్సింగ్ ఏర్పాటకు ఆమోదం తెలిపింది. రూ.14 కోట్లతో ఉద్యోగస్థుల ససతి సముదాయాల అభివృద్ధికి ఆమోదించింది. తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలోని భాస్యకారుల సన్నిధిలోని మకర తోరణానికి, పార్థ సారథి స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి బంగారు అభరణాల బంగారు పూత పూయాలని నిర్ణయించింది. టీటీడీ ఐటీ సేవ విభాగంలో టెక్ రీప్లేస్‌మెంట్ కోసం రూ. 12 కోట్లు నిధులు కేటాయించింది. ఐదేళ్ల పాటు నిర్వహణ కోసం ఈ నిధులు వినియోగించనున్నారు. ట్రస్ట్ ద్వారా టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న ఆలయాల్లో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఘాట్ రోడ్డులో మరణించిన ఏథిరాజ నరసింహ కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేసియా ప్రకటించారు. నో ఫ్లయింగ్ జోన్ గా తిరుమలను ఇచ్చే పరిస్థితి లేదని సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ తేల్చి చెప్పిందని సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు.

# అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల కేటాయింపుపై చర్చలు







## చంద్రబాబు నివాసంలో కేంద్రమంత్రుల భేటీ
## పలు సీట్లపై మూడు పార్టీల నేతల చర్చలు

**అమరావతి, మార్చి 11 (శ్రీచక్ర) :**

ఎన్నికల బరిలోకి దిగేందుకు ఏర్పాటైన టిడిపి–జనసేన, బిజెపి నేతలు సీట్ల సర్దుబాటు, కేటాయింపులపై భేటీ అయ్యారు. టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నేతలు సీట్ల సర్దుబాటుపై ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో చర్చించారు. ఈ భేటీకి టీడీపీ నుంచి చంద్రబాబు, జనసేన నుంచి పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్, పార్టీ జాతీయ నేత బైజయంత్ పండా హాజరయ్యారు. వీరితో పాటు టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరీ ఈ భేటీకి హాజరు కాలేదని సమాచారం. పొత్తులో భాగంగా టీడీపీ 145 అసెంబ్లీ స్థానాలు, 17 లోక్ సభ స్థానాల్లో బరిలోకి దిగనుంది. కూటమిలో ఉన్న జనసేన, బీజేపీకి కలిపి 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ స్థానాలు కేటాయించారు. వీటిలో జనసేన 6 అసెంబ్లీ సీట్ల అభ్యర్థులను జనసేన పార్టీ ప్రకటించింది. బీజేపీ 6 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. అయితే ఏ సీట్లు కేటాయి స్తారు, అక్కడ పోటీ చేసే అభ్యర్థులపై తేల్చేందుకు కూటమి నేతలు చంద్రబాబు నివాసంలో భేటీ అయి చర్చించారు. రెండున్నర గంటలుగా చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల సమావేశం కొనగింది. పలు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలపై సందిగ్ధత వీడలేదు. ముఖ్యంగా మదనప్లలె, శ్రీకాళహస్తి, కదిరి, పి.గన్నవరం స్థానాలపై చర్చించినట్లు సమాచారం. సమావేశం జరుగుతున్న సమయంలోనే చంద్రబాబు నివాసానికి సీఎం రమేష్ వచ్చారు. ఆయన విశాఖ ఎంపీ సీటు ఆశిస్తున్నారని పార్టీలో వినిపిస్తోంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గతవారం ఢిల్లీలో పర్యటించారు. బీజేపీ పెద్దలతో, కేంద్ర మంత్రి అమిత్ షాతో ఇరువురు నేతలు భేటీ అయిన తరువాత పొత్తులపై స్పష్టత ఇచ్చారు. టీడీపీ, జనసేన పార్టీలో ఎన్డీఏలోకి వచ్చాయని.. ఏపీలో ఈ పార్టీలతో కలిసి బీజేపీ పనిచేయనుందని పార్టీ అధిష్టానం ఓ ప్రకటనలో పేర్కొనడం తెలిసిందే. టీడీపీ, జనసేనతో పొత్తు ఖరారు కావడంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదివారం నాడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దుష్టపాలనకు చరమగీతం పాడాలంటే వైసీపీని ఓడించడం ఒక్కటమే మార్గమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటామని పురంధేశ్వరి స్పష్టం చేశారు. విజయవాడలో బీజేపీ మేనిఫెస్టో రథాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మేనిఫెస్టో తయారీలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రాష్ట్రం కోసం ఒకటి, కేంద్రం నుంచి ఏం ఆశిస్తున్నారని రెండు బాక్సులతో బీజేపీ ప్రచార రథాలు పంపిస్తామని చెప్పారు. మేనిఫెస్టోలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు బీజేపీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

# దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

- మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత
- స్వశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోదీ
- మరోమారు తమదే అధికారమని ధీమా



**న్యూఢిల్లీ, మార్చి 11 (శ్రీచక్ర) :**

భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం. మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరు' అని మోదీ విమర్శించారు. 'సశక్త్ నారీ-విక్షిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు రూ.8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు.

# సిరిసిల్ల కార్మికుల ఆందోళన

**రాజన్న సిరిసిల్ల, మార్చి 11 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై చేనేత కార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. తాజాగా బతుకమ్మ చీరలఆర్డర్లు, పెండింగ్ బకాయిలు రూ.200 కోట్లు వెంటనే విడుదల చేసి.. మరమగ్గాల కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ.. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. కాంగ్రెస్ సర్కారు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకుండా నేతన్నల పొట్టగొడుతున్నదని మండిపడ్డారు. నిధులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 11 (శ్రీచక్ర) :**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు..ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానీయా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు అనుదీప్ ,గౌతమ్ , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్ జిత్ మాన్, రోడ్లు భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

- నేడే ఇసికి అందచేయాలని ఎస్.బి.ఐ.కి సుప్రీం ఆదేశాలు
- మరింత గడువు ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ధర్మాసనం

**న్యూఢిల్లీ, మార్చి 11 (శ్రీచక్ర) :**

ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు ఎస్‌బీఐకి అదనపు గడువు ఇవ్వలేమని సుప్రీం తేల్చిచెప్పింది. మంగళవారం లోగా వెల్లడించాల్సిదేనని స్పష్టం చేసింది అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మార్చి 12లోగా విరాళాల వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే' అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది. బాండ్ల వివరాలు తెలియజేసేందుకు తాము మరింత సమయం ఇవ్వాలని ఎస్బీఐ తరపున హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. రేపు ఈసీకి సమర్పించాలని, 15వ తేదీ లోపు సాయంత్రం 5 గంటల్లోపు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో వివరాలు అప్ లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్బీఐ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎస్బీఐకి చెంప పెట్టు లాంటిదని సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ అభిప్రాయ పడ్డారు. కోర్టు ఉత్తర్వులకు సంబంధించి ఎస్బీఐ చైర్మన్ అఫిడవిట్ ÷ల్ చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పాటించకకుంటే ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీతో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తెలియజేయాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ కొనుగోలు చేసిన తేదీ, పేరు, బాండ్ విలువ, బాండ్ రిడీమ్ చేసుకున్న పార్టీ వివరాలు, తేదీ వెల్లడించాల్సి ఉంది. అందుకోసం ఎస్బీఐ సమయం కోరగా, సుప్రీం కోర్టు నిరాకరించింది

# అభివృద్ధికి నిదర్శనం.. పులివెందుల పట్టణం..

- రూ.861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలు
- ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి జగన్

**పులివెందుల, మార్చి 11 (శ్రీచక్ర) :**



అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై జనం ముందు సగర్వంగా పేర్కొన్నారు. ఒక్క రోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డి.. సోమవారం పులివెందుల పట్టణ, నియోజకవర్గ పరిధిలో రూ. 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన పలు నిర్మాణాల వివరాలు..ఇలావున్నాయి. రూ. 500 కోట్ల నాబార్డ్, ఆర్.ఐ.డి.ఎఫ్-37 నిధులు వెచ్చించి.. అధునాతన వసతులతో నూతనంగా నిర్మనించిన డా. వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ (జిజిహెచ్) భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో ప్రతి ఏడాది 150 మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్ తో మొత్తం 750 మంది విద్యార్థులు, 627 పడకల కేపాసిటీతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపిడి బ్లాక్, ఐపీడి బ్లాక్, 24/7 అక్యూట్ కేర్ బ్లాక్ భవనాలు ఉన్నాయి.2) పులివెందుల మైన్స్ సమీపంలో బనానా ప్రాసెసింగ్ యూనిట్ వద్ద.. రూ. 20.15 కోట్ల (రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో) వ్యయంతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక సాంకేతిక, సదుపాయాలతో 5 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్ హౌస్ పులివెందుల మార్కెట్ కమిటీ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న నాలుగు (4÷-ఖ150) కోల్డ్ రూములు, 126 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు (6÷-ఖ21) ప్రీ కూలింగ్ ఛాంబర్లు, లేబర్ క్వార్టర్స్, మిషనరీ రూమ్స్, 60 మెట్రిక్ టన్నుల వేయింగ్ బ్రిడ్జితో పాటు.. బనానా, స్వీట్ లైం కు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లినింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.3) పులివెందుల పట్టణంలో 2.79 ఎకరాల్లో రూ.38.15 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ (రూ.10కోట్లు), పాడా (రూ.28 కోట్లు) నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డా.వైఎస్ఆర్ మినీ సెక్రెటేరియేట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఎ÷-లోర్ లో ఆర్డీవో, స్పందన హాల్, అగ్రికల్చర్, పే/అకౌంట్స్, సబ్ ట్రెజరీ, 3కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాక్స్ ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఎ÷-లోర్ లో పాడా ఆఫీస్, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, సీడీపీవో కార్యాలయం, రెండు కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాకులు ఉన్నాయి.4) పులివెందుల పట్టణ నడిబొడ్డున రూ.70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా సర్వాంగ సుందరంగా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన ల్యాండ్ స్కేప్ మధ్యలో చూపరులను ఆకట్టుకునేలా డా.వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది.5) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్ లో భాగంగా... రూ. 11.04 కోట్లతో (రాష్ట్ర ప్రభుత్వం?ఏపీఎస్పీడిసిఎల్ నిధులు) అభివృద్ధి చేసిన సెంట్రల్ బౌలే వార్డుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. వైఎస్ఆర్ జంక్షన్ కు 500 మీటర్ల దూరంలో అభివృద్ధి చేసిన ఈ మార్గంలో.. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్, రోడ్డుకు ఇరువైపులా 3 మీటర్ల ఫుట్ పాత్, 2.25 మీటర్ల సీటింగ్ ఏరియా, బెంచిలు, 3 మీటర్ల పార్కింగ్ ఏరియా, స్టోన్ బొల్లార్డ్స్, రోడ్డుకు ఇరువైపులా నగిషీలతో తయారైన విద్యుత్ దీపాలు, పూల కుండీల ఏర్పాటుతో.. 6 మీటర్ల బిటి క్యారేజ్ వే వంటి ప్రత్యేకతలు పులివెందుల పట్టణ సరికొత్త జీవనశైలికి నాంది కానున్నాయి.6) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ. 20.69 కోట్లతో అధునాతన వసతులతో 4595 చదరపు మీటర్లలో అధునాతన వసతులతో నిర్మించిన వైఎస్ జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఎ÷-లోర్ లో 58 షాపులు, మొదటి ఎ÷-లోర్ లో 32 షాపులతో పాటు.. టాయిలెట్ బ్లాకులను ఏర్పాటు చేశారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. పట్టణ నడిబొడ్డున రూ.80 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గాంధీ జంక్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సర్కిల్ లో అత్యంత సుందరంగా, జీవకళ ఉట్టి పడేలా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం, చుట్టూ పూలమొక్కలతో ల్యాండ్ స్కేప్, లైటింగ్స్ పులివెందుల పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.8) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ.65.99 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో.. ఎంట్రన్స్ ఎ÷-లాజా, ఎంట్రన్స్ వాటర్ ఫౌంటెన్, 'ఐ లవ్ పులివెందుల' ఎలివేటెడ్ స్టెప్స్, ఓ.ఏ.టి. ఏరియా, బ్రిడ్జి, మ్యూజికల్ లేజర్ ఫౌంటెన్, మేజ్ గా÷-డ్గ÷న్, కిడ్స్ ప్లే ఏరియా, కనెక్టింగ్ బ్రిడ్జి, ఐస్ ల్యాండ్ -స్టోన్ గజాబొ, గజాబొ పార్క్, పెర్గోలా, బోటింగ్ జెట్టీ, అర్బన్ ఫారెస్ట్ తదితర ప్రత్యేక సదుపాయాలు పులివెందుల పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందివ్వనున్నాయి.9) పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా.. ప్రయివేట్ పార్ట్నర్ ఆధ్వర్యంలో.. రూ.175 కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన.. రెడీమేడ్ సూట్స్, వస్త్ర ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన, పేరెన్నికగన్న 'ఆదిత్య బిర్లా యూనిట్' ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారభించారు. ఈ పరిశ్రమ స్థాపనతో 2100 మందికి ఉద్యోగావకాశాలు అందనున్నాయి. ఇప్పటికే 500 మంది ఉద్యోగాలను కూడా పొందారు.10) ఇడుపులపాయ ఎస్టేట్ లో రూ.39.13 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ, పాడా నిధులతో 16 ఎకరాల్లో నిర్మించిన డా. వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఇప్పటికే పరిసర అందాలు, నెమళ్ల పార్కు, పచ్చదనంతో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఇడుపులపాయ ఎస్టేట్.. నూతనంగా ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ తో మరింత పర్యాటక శోభను సంతరించుకుంది. ఇందులో 48 అడుగుల వైఎస్ఆర్ విగ్రహం, ఆడియో విజువల్ బ్లాక్, ఫోటో గ్యాలరీ, ఎంట్రన్స్ బ్లాక్, పెవిలియన్ బ్లాక్ లతో పాటు.. చిల్డ్రన్ పార్క్, డిపేక్షన్స్, ట్రాపికల్ గా÷-డ్గ÷న్ లోటస్ పాండ్, స్టెప్పుడ్ గా÷-డ్గ÷న్, ఫ్లోరల్ పార్క్, స్టోన్ గాజేబోస్, పాదయాత్రకు సంబందించిన 21 విగ్రహాల సమూహం, 3 టాయిలెట్ బ్లాకులు పర్యాటకులకు సంతృప్తి స్థాయిలో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని అందివ్వనున్నాయి.ఈ సందర్బంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ రోజు తన సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరిముందు నిలుచున్నానంటే.. మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే' అన్నారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి.. పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది అనంతం అని.. కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుందన్నారు. సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదన్నారు.? ?ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నింటిలోను.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పాల్గొనగా.. జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణెళిష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు అన్ని కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డి లతో పాటు.. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం. టి.కృష్ణబాబు, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలను కాపాడుకునే బాధ్యత నాది





- నగరంలోని చౌక్‌లో ముస్లిం పిలుపు.. టిడిపి గెలుపు పేరుతో రోడ్ షో
- బీజేపీతో పొత్తు ఉందని ముస్లింలకు ఆందోళన అవసరం లేదు
- నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించండి
- ఒక్క ముస్లిం కుటుంబానికి అన్యాయం జరిగినా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- టీడీపీ అభ్యర్థి టి.జి భరత్

**కర్నూలు, మార్చి 11(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలోని ముస్లింలందరికీ తాను అండగా ఉంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ భరోసా ఇచ్చారు. టిడిపి బీజేపీతో పొత్తు పెట్టుకున్నందు వల్ల ముస్లింలకు అన్యాయం జరుగుతుందని కొందరు స్వార్థ పరులు చెప్పే మాటలు నమ్మొద్దన్నారు. ముస్లింలను కాపాడుకునే బాద్యత తాను తీసుకుంటానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేసే టి.జి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్.ఆర్.సి, సి.ఎ.ఎ ఇలా ఏ బిల్లు అయినా రాని.. కర్నూల్లో ఒక్క ముస్లిం కుటుంబానికి అన్యాయం జరిగినా తన ఎమ్మెల్యే పదవికే రాజీనామా చేస్తానని టి.జి భరత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలోని చౌక్ బజార్లో ముస్లిం పిలుపు.. టిడిపి గెలుపు పేరుతో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా, ముస్లిం నేతలు పాల్గొన్నారు.

**లోకల్ వర్సెస్ నాన్ లోకల్ మధ్య పోటీ..**

రానున్న ఎన్నికల్లో కర్నూల్లో లోకల్ వర్సెస్ నాన్ లోకల్ మధ్య పోటీ జరుగుతుందన్నారు. దశాబ్దాలుగా కర్నూల్లో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న తమను గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కులం చూడకుండా తాము ఎలాంటి వ్యక్తులమో అందరూ గుర్తించాలని భరత్ సూచించారు. తాము అన్ని కులాలు, మతాలను సమానంగా చూస్తామని తెలిపారు. అందుకే తమ దగ్గర ముస్లింలు కూడా దశాబ్దాలుగా పని చేస్తున్నారన్నారు. తాము కుల, మత బేధాలు చూపిస్తే ఇన్నేళ్లుగా ఎందుకు ఉంటారని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల్లో లబ్ది పొందేందుకు తమ గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారని చెప్పారు. తాము ముస్లింలకు కీడు చేశామని చెప్పడానికి ఒక్క ఉదాహరణైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కర్నూల్లో తనను గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. తాను తీసుకొచ్చిన 6 గ్యారెంటీలు ఐదేళ్లలో తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఇది చేయని పక్షంలో రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించి తన పనితీరు చూడాలని టి.జి భరత్ కోరారు.


**జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు అన్యాయం**

**టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా..**

వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లింలకు న్యాయం జరగలేదని టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా మండిపడ్డారు. ఎన్నికలకు ముందు జగన్ హామీలిచ్చి గెలిచిన తర్వాత వాటిని అమలు చేయలేదన్నారు. దుల్హన్ పథకానికి నిబంధనలు పెట్టి అర్హులకు అందకుండా చేశారని ధ్వజమెత్తారు. ఇలాంటి నిబంధనలు ఉంటాయని ముందే ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. ఇక ఈ నాయకులు రూ. 5వేల కోట్ల మైనారిటీల సొమ్మును మింగేశారని ఆరోపించారు. ముస్లింల కోసం చంద్రబాబు నాయుడు ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేయదలిస్తే.. ఈ ప్రభుత్వంలో నిధులే కేటాయించలేదన్నారు. వైసీపీ పాలనలో ముస్లింలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఎన్నికలొచ్చాయని కర్నూల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. కర్నూలు ప్రజలకు టి.జి వెంకటేష్ ఎంతో సేవ చేశారన్నారు. ఆయన బాటలోనే సేవ చేసేందుకు టి.జి భరత్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో టి.జి భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అప్పుడే యువకులు, మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్, జనసేన కర్నూలు ఇంచార్జి అర్షద్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, కార్పోరేటర్ లతీఫ్, మైనారిటీ కమిటీ నగర అధ్యక్షుడు హమీద్, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు అబ్బాస్, తెలుగు మహిళా పార్లమెంట్ అధ్యక్షుడు ముంతాజ్, నేతలు నౌషాద్, ఇబ్రహీం, మెహబూబ్, మెహబూబ్ ఖాన్, జుబేర్ ఆలీ ఖాన్, గౌస్ మోయినుద్దీన్, అబ్దుల్ రజాక్. అన్వర్, ఖాజా మోయినుద్దీన్, షేక్ ఖాజా, మున్నా షా నవాజ్, సలీం ఖాన్, ఫిరోజ్, రెహ్మత్, అజ్మత్, అస్వర్, మోయిన్, షోయూబ్, అబ్బాస్, తదితర ముఖ్య నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల సూర్య డోన్ మాజీ సర్పంచ్ టీఈ.పెద్ద కేశవయ్య గౌడ్ ఇంటికి





**డోన్, మార్చి 11 (శ్రీచక్ర) :**

డోన్ పట్టణ మాజీ సర్పంచ్ టీఈ పెద్ద కేశవయ్య గౌడ్ ఆహ్వానం మేరకు టిడిపి డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఆయన స్వగృహమునకు వెళ్లి తనకు మద్దతు ఇవ్వగలరని కోరగా ఆయన తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ అఖండ మెజార్టీ రావడానికి తమ వంతు సాయశక్తుల కృషి చేయగలనని తెలిపియున్నారు.

## కోట్ల జయసూర్య ప్యాపిలిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**డోన్, మార్చి 11 (శ్రీచక్ర) :**

ప్యాపిలి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయము ప్రారంభోత్సవమునకు విచ్చేసిన కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి కోట్ల రాఘవేంద్ర రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్ రామసుబ్బయ్య టి శ్రీనివాసులు తదితర ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని జయప్రదం కావించారు.

## చిన్నతుంళంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం





**పెద్దకడబూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంళం గ్రామంలో గ్రామ సర్పంచ్ బసమ్మ, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, శివ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో చెత్తాచెదారంతో నిండుకొని పోయిన డ్రైనేజీ పూడికను తీయించారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెత్త జేసీపీ ద్వారా తొలగించారు. గ్రామంలో చెడిపోయిన చేతిపంపులకు మెకానిక్ పౌలయ్యతో మరమ్మతులు చేయించారు. అలాగే చిన్నతుంళం పంచాయతీ మజరా గ్రామమైన బాపురంలో వెలసిన శ్రీ గంగాదేవి రథోత్సవం సందర్భంగా స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు. బాపురంలో పారిశుద్ధ్య పనుల ద్వారా పరిశుభ్రతను నెలకొల్పారు. శ్రీ గంగాదేవి రథోత్సవానికీ వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ బసమ్మ వెల్లడించారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పెద్దకడబూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**





పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మహిళా ఉపాధ్యాయులు నాగజ్యోతి, మాలతి, సునీత, హేమ, హసీనా బేగంలను సహచర ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని, స్త్రీలు అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నారని, విద్యాపరంగా మహిళలు ముందు వరుసలో ఉన్నారని, మహిళా ఉపాధ్యాయులు గృహిణిగా తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తూ ఉపాధ్యాయురాళ్లుగా విశేషమైన సేవలు అందిస్తున్నారని హెచ్ఎం వెంకటేశ్వర్లు ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు గుంటేప్ప, దామోదర్, నబీసాహెబ్, హుసేని, రాజేంద్రప్రసాద్, కిరణ్ కుమార్, రవీంద్ర, శివన్న, విజయకుమార్, శంకరప్ప, దొరబాబు, మనోహర్, బీరప్ప, నరసప్ప పాల్గొన్నారు.

## దివంగత టీజీ గౌరమ్మకు ఘన నివాళి





**కర్నూలు, మార్చి11(శ్రీచక్ర):**

మాజీ యంపి టీజీ వెంకటేష్ మాతృమూర్తి స్వర్గీయ టీజీ గౌరమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమం ఇవాళ వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ దివంగత మాతృమూర్తికి టీజీ వెంకటేష్ కుటుంబసభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ గౌరమ్మ అడుగుజాడల్లో టీజీ వెంకటేష్ సేవాదృక్పథం అలవరచుకుని, గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు ప్రశంసించారు. సేవకు ప్రతిరూపమైన కన్నతల్లి ఆశయాలను టీజీ వెంకటేష్ కొనసాగిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నగరప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వేలాది మందికి టీజీ వెంకటేష్ విందుభోజనాలు ఏర్పాటు చేశారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ తిక్రప్ప తాత ఉరుసు మహోత్సవం

**పెద్దకడబూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ తిక్రప్ప తాత ఉరుసు మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. తిక్రప్ప తాత దర్గాలో పూజారి జుబేర్ సాహెబ్ తాత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జుబేర్ సాహెబ్ తాత మాట్లాడుతూ దర్గాలో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయన్నారు. గ్రామస్థులు దర్గాకు వచ్చి తిక్రప్ప తాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం దర్గా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం తిక్రప్ప తాత సమాధి వద్ద భక్తులు జుబేర్ సాహెబ్ తాతతో ప్రత్యేక ప్రార్థనలు చేయించుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మూకిరెడ్డి, తోవి ఈరన్న, పెద్ద హనుమంతు, నాగరాజు, హనుమంతు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**పెద్దకడబూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండలంలోని దొడ్డిమేకల, కంబళదిన్నె, కల్లుకుంట, నాగలాపురం, బసలదొడ్డి, తారాపురం, చిన్నకడబూరు గ్రామాలలో నేడు అనగా మంగళవారం 10 గంటలకు టీటీడీ సభ్యులు సీతారామరెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ నేతలు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి పర్యటిస్తారని ఎంపీడీఓ జనార్ధన్ సోమవారం తెలిపారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. కావున ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

# మార్చి 14వ తేదీన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భూమి పూజ

- కర్నూలు జగన్నాథ గట్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక
- ముఖ్యమంత్రి సభ ఏర్పాట్ల కొరకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, మార్చి 11(శ్రీచక్ర):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈనెల 14 వ తేదీన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భూమి పూజ నిమిత్తం కర్నూలుకు రానున్న సందర్భంగా సభా స్థలి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నం జగన్నాథ గట్టు పై జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి మార్చి 14వ తేదిన ముఖ్యమంత్రి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ లతో కలిసి హెలిప్యాడ్, వేదిక స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్ దగ్గర , అవసరమున్న ప్రదేశాలలో బ్యారికేడింగ్ పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని , పైలాన్ కు ఎదురుగా చదును చేసిన స్థలాన్ని ఇంకా చదును చేసి ముఖ్య అతిధులు ఒకవైపు , వేదిక ఎదురుగా దాదాపు 1000 మంది పైగా కూర్చునే విధంగా ఏర్పాటు, గ్రీన్ రూము తదితర కూడా ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు ని కలెక్టర్ ఆదేశించారు. పైలాన్ అందరికీ స్పష్టంగా కనిపించే విధంగా వేదిక ఏర్పాటు చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేదికపై కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన అభివృద్ధి పనుల శిలా ఫలకాలను ముఖ్యమంత్రిచే ఆవిష్కరించే విధంగా అవసరమైన స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ కోరారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆర్ అండ్ బి ఎస్ ఈ నాగరాజు,అడిషనల్ ఎస్పి గుమ్మడి నాగబాబు, డి.ఎస్.పి విజయ్ శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ , ఆర్డిఓ శేషి రెడ్డి, కల్లూరు తహశీల్దార్ మునివేలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ సేవలు మరువలేనివి

- తహసీల్దార్ సురేష్ బాబు

**పెద్దకడబూరు, మార్చి 11 (శ్రీచక్ర)**



పెద్దకడబూరు మండల డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ సేవలు మరువలేనివని తహసీల్దార్ సురేష్ బాబు కొనియాడారు. సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ బాబు, రీ సర్వే డీటీ మహేష్, ఆర్ఐ మహేష్, వీఆర్వోల సంఘం డివిజన్ నాయకులు నారాయణ రెడ్డి, వీఆర్వోల సంఘం మండల అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ పెద్దకడబూరు మండల డిప్యూటీ తహసీల్దార్ గా వీరేంద్ర గౌడ్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. అలాగే రెవిన్యూ సిబ్బందికి అన్ని విధాలా సహకరించారని తెలిపారు. ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేస్తే తప్పనిసరిగా గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, మండల సర్వేయర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుడిని గెలిపిస్తే కర్నూలు అభివృద్ధి

- ప్రతి ముస్లింకు అండగా ఉంటానని టీజీ భరత్ హామీ
- కొత్తపేటలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం

**కర్నూలు, మార్చి 11(శ్రీచక్ర):**



కర్నూల్ వాసినైన తనను గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అండగా ఉంటానని కర్నూలు నిజయోకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని 50వ వార్డు కొత్తపేటలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం ఆయన చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఆయన స్వయంగా రూపొందించిన ఆరు గ్యారంటీల కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. తన ప్రత్యర్థి కర్నూల్ వాసి కాదని.. తమ కుటుంబం దశాబ్దాలుగా కర్నూల్ ప్రజలకు సేవ చేస్తోందన్నారు. స్థానికేతరులను గెలిపిస్తే ప్రయోజనం ఉండదన్నారు. కర్నూల్ ప్రజల సమస్యలన్ని గత పదేళ్లుగా తాను చూస్తున్నానని.. వీటన్నింటిని ఎలా పరిష్కరించాలో తన వద్ద ఒక ప్రణాళిక ఉందన్నారు. స్థానికుడు అయిన తనను గెలిపిస్తే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కులం, మతం చూడకుండా వ్యక్తి ఎలాంటి వారో చూసి ఓటు వేయాలని కోరారు. కులం పేరుతో చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సూచించారు. కర్నూలులో ఉన్న ప్రతి ముస్లింకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన ఆరు గ్యారంటీలు అమలు చేస్తే.. 20 ఏళ్లపాటు కర్నూలు ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్కీటూ గోపీ, బి.వెంకటేశ్వర్లు, దశరథరామానాయుడు, మణి శంకర్ నాయుడు, మద్దిలేటి, రుద్రప్ప, మధుసూదన్ గుప్తా, వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, రఫి, రాజాన్, నవీన్, శంకర్, సూర్య నారాయణ, భరత్, మునాఫ్, విక్రమ్ సింగ్, ప్రశాష్ తదితర ముఖ్యనాయకులు, బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

# ముస్లింల కుటుంబానికి దతపుత్రుడుల ఉండాలని తాను కోరిక

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**

ముస్లింల కుటుంబాలలో దత్త పుత్రుడుగా ఉండిపోవాలని తన కోరిక అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు . సోమవారం స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నందు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఇమాంలు, మౌజన్ లకు ఇంటి స్థలాలు గుర్తించి వారికి పట్టాలు అందజేసి, ఇంటి నిర్మాణానికి 1.80 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి, 1 కోటి రూపాయలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్వయంగా అందించేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ముందుకు వచ్చిన నేపథ్యంలో ఆయనను ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో 2007లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా నంద్యాల వరదరాజులరెడ్డి వున్న సమయంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన దాదాపు 62 మంది ఇమాంలు, మౌజన్ లకు ఇళ్ల స్థలాలు మంజూరైతే, వారికి స్థలాలు చూపడంలో వరదరాజులరెడ్డి, తర్వాత టిడిపి పాలకులు విఫలమైతే, గత 6 నెలల క్రితం తనను వారు కలిసిన నేపథ్యంలో తాను ఆర్డీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ లను కలిసి స్థలాలను గుర్తించి వారికి అందజేశానని వివరించారు. ఈ పనికి అల్లాహ్ తనను ఎంచుకోవడం ఆనందకరమన్నారు. తాను ఇది ఓట్ల కోసం చేయడం లేదని, కేవలం అల్లాహ్ కృప కోసం చేశానని తెలిపారు. ఇస్లాం అంటే శాంతి, ముస్లిం లంటే ప్రేమ అని, వారు ధర్మం వైపు నిలవాలని కోరారు. పట్టణంలో నూతనంగా 3 మసీదుల నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి. ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు జిలానీ బాష, కమాల్ బాష, వైసీపీ నాయకులు పాలగిరి ఖాజా, నూరీ, ఫరీద్ బాష, హిదాయత్, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# ఏం చేశారని వైసీపీకి ఓటు వేయాలి

- బండిమెట్టలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన యువకులు
- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్



**కర్నూలు, మార్చి 11(శ్రీ చక్ర):**

ఈ ఐదేళ్లు ప్రజలకు ఏం చేశారని రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని కర్నూలు నిజయోకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ప్రశ్నించారు. సోమవారం నగరంలోని 3వ వార్డు బండిమెట్టలో వైఎస్సార్సీపీకి చెందిన ఇర్ఫాన్ తన బృందంతో కలిసి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీజీ భరత్ యువకులందరికీ పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశంలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారందరూ ఈ 30 రోజులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృష్టి చేయాలని కోరారు. తెలుగుదేశంతోనే మంచి భవిష్యత్ ఉంటుందని యువత ఆకర్షితులవుతున్నారని అన్నారు. టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకోవడంతో ముస్లింలకు అన్యాయం జరుగుతుందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కర్నూలులో ఉన్న ముస్లింలందరికి ఎలాంటి కష్టం లేకుండా చూసుకునే బాధ్యత తనదని భరత్ హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులు ఎవరూ అభద్రతా భావానికి గురవ్వద్దని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి సంక్షేమం, అభివృద్ధి అందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఈదాస్, షాబీర్, నాసిర్, సాధిత్, నవాజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నాగ వీరంజినేయులు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులు తదితరు ముఖ్య నాయకులు, బూత్ ఇంఛార్జ్‌లు అందరూ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జీతం తీసుకుని ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తున్నారు

**మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**

మున్సిపాలిటీలో జీతం తీసుకుంటూ ఎమ్మెల్యే రాచమల్ల ఇంట్లో పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంట్లో పని చేసే డ్రైవర్, వంట వారు, వైసిపి సోషల్ మీడియాలో పనిచేసే వారు మున్సిపాలిటీ నుంచి జీతం తీసుకుంటున్నారని విమర్శించారు. నాలుగేళ్లుగా ఐదు మంది ప్రజలు కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటూ ఎమ్మెల్యే ఇంట్లో పని చేస్తున్నారని తెలిపారు. ఇది ఎంతవరకు సమర్ధనీయమని ప్రశ్నించారు. సొంత ఆస్తి లాగా మున్సిపాలిటీని ఎమ్మెల్యే వాడుకుంటున్నారని విమర్శించారు. ఈ దుస్సాంప్రదాయం ఇక్కడ తప్పా మరెక్కడా లేదన్నారు. కాంట్రాక్టులు కూడా ఓకే వ్యక్తి పేరుతో చేస్తున్నారని, ఏ కౌన్సిలర్ నేరుగా సమస్యలు అధికారులకు చెప్పుకునే పరిస్తితి లేదని వివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు, అయన బావ మరిది బంగారు రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారానికి వాలంటీర్లలను, వైన్ షాపుల్లో పనిచేసే ఉద్యోగులను వినియోగించుకుంటున్నారని, ఏక పక్షంగా ఇలా ప్రభుత్వ జీతాలతో పని చేసే వారు రాజకీయ పార్టీ ప్రచారానికి పనిచేయడం సరైనది అవునా కాదో వారే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వివరించారు. ప్రజలు కూడా ఈ విషయంపై ఆలోచించి రానున్న ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పేదవారికి అనుకూలంగా ఉన్న నాయకునికి ఓటు వేయండి


● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం సోమవారానికి 24వ రోజుకు చేరుకుంది. పేదరికానికి అనుకూలంగా ఉన్న నాయకునీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఉదయం ఏడు గంటల 10 నిమిషాలకే ప్రచారం ప్రారంభమవ్వగా, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఇన్చార్జి పోస భాస్కర్, కౌన్సిలర్ పోసా వరలక్ష్మి, యువ నాయకులు అక్రమ్, మన్సూర్ ఇలాహి ఘన స్వాగతం పలికారు. 34 వార్డులో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మరొకమారు తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని, తమ హయాంలో మంచి చేసి ఉంటేనే ఆదరించాలని ఆయన వార్డు లోని గడపలోని ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. 34వ వార్డులో దాదాపు 34 కోట్ల రూపాయల మేర సంక్షేమం, కోటి 40 లక్షల రూపాయల మేర అభివృద్ధి జరిగిందని వివరించారు. పేదవారికి అనుకూలంగా ఉన్న నాయకునికి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రాగ నరసింహ రావు ముఖ్య నాయకులు షేక్ అక్రమ్, షేక్ ఖాజా పీ(కెపి బిల్డర్స్) గజ్జల కళావతి, నాగ శయన తదితరులు పాల్గొన్నారు.



# జార్జి క్లబ్ ఈసీ మెంబర్గా శంకర్ రావు గెలుపు



**ప్రొద్దుటూరు, మార్చి 11 (శ్రీచక్ర) :**

రిటైర్డ్ ఎస్సై శంకరరావు కు సోమవారం ప్రొద్దుటూరు తాలూకా ఫించనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విశ్రాంత ఉద్యోగుల మధ్య సన్మానం నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం ప్రొద్దుటూరు జార్జ్ క్లబ్ కమిటీ ఎన్నికలలో రిటైర్డ్ ఎస్సై శంకరరావు ఈ. సి. మెంబర్ గా పోటీ చేసి గెలుపొందిన నేపథ్యంలో ఈ విషయమై సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి తిరుపతి స్వామి, ప్రొద్దుటూరు తాలూకా ఫించనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెన్నారెడ్డి, వెంకటయ్య యాదవ్, లక్ష్మన్న, రంగారెడ్డి, ఆంజనేయులు, సత్యం, దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు పట్టణంలో మహిళా శంఖారావం

**కందుకూరు, మార్చి11(శ్రీచక్ర) :**

ఇంటూరి సౌజన్య ఆధ్వర్యంలో ఇంటింటి తలుపు తడుతున్న తెలుగు మహిళలు.. ఈ ఐదేళ్లలో నష్టపోయింది చాలు.. ఇకనైనా మేల్కొందాం. మన తలరాతను మనమే మార్చుకుందాం... జగన్మోహన్ రెడ్డిని సాగనంపుదాం. తెలుగుదేశం పాలనను తెచ్చుకుందాం... అంటూ, మహిళలంతా సైన్యంలా ముందడుగు వేస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ, ఆయన శ్రీమతి సౌజన్య చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం నేటితో 10వ రోజుకు చేరుకుంది. ఈరోజు 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలోని రామాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంచారు. బాగున్నారా అక్కయ్యా ! ఏం చదువుతున్నావు చెల్లెమ్మా ! ఆరోగ్యం బాగుందా అమ్మమ్మా... అంటూ వారి కుటుంబ సభ్యురాలిలా కలిసిపోయి సౌజన్య పలకరిస్తున్న తీరుకు ప్రతి ఒక్కరూ ముగ్దులై ఇంటి లోపలికి ఆహ్వానిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏమి నష్టం జరుగుతుందో అంశాల వారీగా, అంకెలతో సహా సౌజన్య వివరిస్తున్నప్పుడు మహిళలు శ్రద్ధతో వింటున్నారు. అలాగే రాబోయే తెలుగుదేశం జనసేన ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాలు గురించి లోతుగా వివరిస్తూ స్థానికులను ఆకట్టుకుంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శ్రీరాంనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 50లక్షల రూపాయలు కేటాయించి శంకుస్థాపన కూడా చేస్తే .... వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా పక్కన పెట్టిన విషయాన్ని స్థానికులు సౌజన్య తెలపగా... రాబోయే ప్రభుత్వంలో ఆ నిర్మాణాన్ని మనమే మొదలుపెట్టి పూర్తిచేద్దామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇస్తూ ముందుకు సాగారు. ఇంటూరి నాగేశ్వరరావు ని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మాజీ వార్డు కౌన్సిలర్ ముచ్చు వరమ్మ, వార్డు మహిళ నాయకులు, పట్టణ మహిళ నాయకులు గుమ్మడి మాల్యాద్రి, బూసి రాజు, చెంచు కృష్ణ, యల్లంటి మాల్యాద్రి, యనమల కనకరాజు, పెద్దకత్తుల రవి, పిరతల బాలాజీ, దార్ల శీను, గెంటినపల్లి ప్రసాదు, చరణ్ తేజ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ కడప జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు రేంజ్ డిఐజి



**కడప, మార్చి 11 (శ్రీచక్ర) :**

కడప జిల్లాలోని పులివెందుల, ఇడుపుల పాయ లలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి సోమవారం కడప జిల్లాకు విచ్చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కడప ఎయిర్ పోర్టులో కర్నూల్ రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు ఘనంగా స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# వైఏ డిగ్రీ కళాశాలలో నూతన ఓటర్ల చైతన్యం



చీరాల, మార్చి11(శ్రీచక్ర) :

చీరాల పట్టణం లోని యార్లగడ్డ అన్నపూర్ణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన ఓటర్లుకు ఓటు యొక్క ప్రాముఖ్యతపై ఇన్చార్జి ప్రిన్సిపల్ నీలాకుమారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలాకుమారి మాట్లాడుతూ...కొత్తగా ఓటు పొందిన యువ ఓటర్లు తమ యొక్కఅభిప్రాయాలను మరియు ఆలోచనలను న్యూస్ ప్రతినిధులతో పంచుకున్నారు అని అన్నారు. 2024లో జరగబోయే ఎన్నికలలో మొదటిసారి తమ వంతు ఓటు హక్కును స్వయంగా వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఓటు హక్కును కులమతాలకు అతీతంగా,ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకుంటామని స్పష్టం చేశారన్నారు. డబ్బు,మద్యం,ఇతర ప్రలోభాలకు అందకుండా తమతో పాటు తమ కుటుంబ సభ్యుల్లో కూడా అవగాహన తీసుకొస్తామని తెలిపారన్నారు. ఐదేళ్లకు ఒకసారి వినియోగించుకునే ఓటు హక్కు అత్యంత విలువైనది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని లు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదంతో ఇద్దరూ యువకులు మృతి

**ఒంగోలు, మార్చి11(శ్రీచక్ర) :**



కొత్తపట్నం మండలం మడవనూరు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెంది నట్లు పోలీసు వారు తెలిపారు టంగుటూరు మండలం కందులూరు కు చెందిన రోమోరియో దార్ల సు శాంత్ లు బైక్ పై జాతరకు బయలుదేరు మితిమీరి వేగంతో వెళుతూ మడమనూరులోని మలుపు తిప్పుతూ అదుపుతప్పి కింద పడ్డారు ఫెన్సింగ్ రాళ్లు తగిలి రో రోమా స్పాట్లో చనిపోగా సూర్య ఆసుపత్రిలో చనిపోయారు సుశాంత్ పరిస్థితి విషయంగా ఉంది.

# పాస్టర్స్ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం

ఎర్రగొండపాలెం, **మార్చి11(శ్రీచక్ర) :**

దోర్నాల మండల పాస్టర్స్ మరియు సువార్తికుల అసోసియేషన్ కమీటి లోని సభ్యుడు సుండిపెంట గ్రామంలోని ప్రేమామయుడు ప్రార్థన మందిరం యొక్క సంఘకాపరి పాస్టర్ కోలా చిన్న యోహాను సతీమణి కోలా ప్రమీల సుమతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సువార్తికులు బ్రదర్ చాట్ల.గంగయ్య మరియు కమిటీ పెద్దలు గౌరవ అధ్యక్షులు పాస్టర్ పూర్ణకంటి.జేమ్స్, సెక్రటరీ పాస్టర్ సింగా ఏసన్న, ట్రెజరర్ పాస్టర్ యలకపాటి ప్రేమన్న, గౌరవ సలహాదారుడు బ్రదర్ సింగా రాజేష్ గార్లులి సుండిపెంట గ్రామంలోని పాస్టర్ కోలా చిన్న యోహాను కుటుంబమును దర్శించి వారిని ఆదరించి, ధైర్యపరచి 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయమును అందించి కుటుంబ మరియు సంఘ క్షేమాభివృద్ధి కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పాస్టర్ దొండపాటి బాబు రావు మరియు పాస్టర్లు పాల్గొనడం జరిగినది.





# సిద్ధం సభను జయప్రదం చేసిన వైసీపీ శ్రేణులకు ధన్యవాదాలు

● గంటా రమణయ్య



**పామూరు, మార్చి11(శ్రీచక్ర) :**

రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం మహాసభను విజయవంతం చేసిన పామూరు మండల వైసీపీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వైసిపి నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గంటా రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి తిరుగులేదని, కనిగిరి నుంచి దద్దాల నారాయణ యాదవ్ గెలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# రామచంద్రపురం టిక్కెట్ విషయంలో తన అభ్యర్థిత్వం పరిశీలించండి!

● టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుని కోరిన టీడీపీ నేత :డాక్టర్ చప్పిడి!



**రామచంద్రపురం, మార్చి11(శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంనియోజకవర్గం అసెంబ్లీ టిక్కెట్ విషయంలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడుని టీడీపీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు వెంకటేశ్వరరావు అచ్చం నాయుడుని నిమ్మాడలో స్వయంగా కలిసి తాను పార్టీకి ,నియోజకవర్గ ప్రజలకు చేసిన పలు సేవా కార్యక్రమాలను ఆయనకు తెలియజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పార్టీ కోసంఇప్పటి వరకు కష్టపడి ఉన్నానని అలాగే రామచంద్రపురం నియోజకవర్గంలో కూడా అనేక వైద్య శిబిరాల ద్వారా ప్రజలందరికీ చేరువలో ఉచిత సేవాకార్యక్రమాలు ద్వారా పరిచయస్తుడునై ఉన్నట్లు తెలియజేసారు. అలాగే నియోజకవర్గ పరిధిలో శెట్టిబలిజ సామాజిక వర్గంలో తనకు ఎక్కువ శాతం బంధుమిత్రులు తోపాటు వృత్తి రీత్యా అభిమానులు సైతం ఉన్నారని,అలాగే వర్గ బేధాలు లేకుండా అందరివాడుగా అందరితో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లగలవాడని తెలియజేసారు. దీంతో తన అభ్యర్థిత్వాన్ని రామచంద్రపురం నియోజకవర్గానికి పరిశీలించవలసిందిగా కోరడం జరిగింది. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మీడియాకు తెలిపారు.నిమ్మాడలో అచ్చం నాయుడు ని కలిసి పార్టీ అభిమానిగా తాను కోరడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నానని అదేవిధంగా కొన్ని కార్యక్రమాలలో నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యంతో కలిసి పాల్గొన్నానని కూడా రాష్ట్ర అధ్యక్షులం అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్లి నట్లు వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# కోలంకలో గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యం!



**కాజులూరు, మార్చి11(శ్రీచక్ర) :**

కాజులూరు మండలం కోలంక గ్రామంలో కోలంక నుండి చలివేంద్రపాడు వెళ్ళు రోడ్డులో పందులు పాక దగ్గరలో గుర్తు తెలియని మృతదేహాన్ని గొల్లపాలెం పోలీసులు కనుగోన్నారు.ఈమేరకు గొల్లపాలెం ఎస్ ఐ యస్ తురసీరామ్ కదనం ప్రకారం సోమవారం మండలానికి చెందిన కోలంకలో మత్స్యవాయి సత్యనారాయణ కు చెందిన వరిచేలు, బ్రాందీ షాపు సమీపములో గల పంట బోదులో గుర్తుతెలియని పురుషుని మృతదేహం ఉన్నట్లు స్థానిక విఆర్వో ద్వారా కనుగొన్నారు. మృతదేహానికి తెలుపు , పచ్చ రంగు చారలు కలిగినదుస్తులు పొడవు చేతులు షర్టు, సిమెంటు రంగు నిక్కరు, తెలుపు నలుపు రంగు టవలు మెడలోను మృతుడు కలిగి ఉన్నట్లు గురించారు. అయితే మృతదేహాన్ని గుర్తు పట్టడానికి వీలులేని విధంగా ముఖం కుళ్ళిపోయి, ముఖమునకు, బాడీ కి పురుగులు పట్టి దుర్వాసన కొట్టుచున్న సమయంలో కనుగొన్నారు.కోలంక వీఆర్వో చూసి విషయం గొల్లపాలెం ఎస్ఐ యస్ తులసిరాం కి తెలియజేయగా ఎస్సై ఈవిషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

● **256 బస్తాలు స్వాధీనం**



**చింతూరు, మార్చి11(శ్రీచక్ర) :**

అక్రమంగా దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య సోమవారం పట్టుకున్నారు.స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని చింతూరు జిసిసి గోడౌన్ కు తరలించాలని రెవెన్యూ అధికారులకు పిఓ కావూరి చైతన్య ఆదేశించారు.వివరాల లోకి వెళితే తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన రేషన్ బియ్యం దళారులు కొనుగోలు చేసి మండలంలోని గంగన్నమెట్ట గ్రామంలో ఓ ఇంట్లో ఉంచినట్లు ఐటిడిఎ పిఓ కావూరి చైతన్యకి సమాచారం అందింది.దీంతో పిఓ కావూరి చైతన్య రెవెన్యూ సిబ్బందితో కలిసి గంగన్నమెట్టలోని ఓ ఇంట్లో దాచిన రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది.ఈ పట్టుకున్న రేషన్ బియ్యంలో 91 బస్తాలు గోనె సంచిలో ఉన్నట్టు,మిగతావి ప్లాస్టిక్ బస్తాల్లో ఉన్నట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలను చింతూరులోని జిసిసి గోడౌన్ కి తరలించాలని పిఓ చైతన్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ అక్రమ రేషన్ బియ్యం పై విచారణ చేపట్టి దళారుల పై అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది.

# మాణిక్యాలమ్మ మహాలక్ష్మి ఆలయనిర్మాణానికి జనసేన ఇంచార్జి చంద్రశేఖర్ విరాళం!





**రామచంద్రపురం, మార్చి11(శ్రీచక్ర) :**

కె.గంగవరం మండలం బ్రహ్మపురి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాలమ్మ , మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయం నిర్మాణానికి రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ లక్ష రూపాయల విరాళం అందజేశారు .ఈమేరకు సోమవారం చంద్రశేఖర్ పలువురు జనసైనికులుతో కలిసి బ్రహ్మపురి వెళ్ళారు. ఈసందర్భంగా అక్కడ ఆలయ కమిటీ పెద్దలకు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు.కాగా కమిటీచైర్మన్ పోలిశెట్టి శ్రీ రామ చంద్రమూర్తి, సెక్రటరీ దేవు సుబ్బారాయుడు, కమిటీ సభ్యులు సలాది వీర భద్రరావు,సలాది సత్యనారణ, బొంద సత్యనారాయణ, ఇనకొండ సత్యనారాయణ, పోలిశెట్టి వెంకట రమణ, ఇనకొండ ఈశ్వరరావు,పెమ్మన బోయిడా వీరాజు, పోలిశెట్టి ఈశ్వరుడు, ఆకుల మాణిక్యాలరావు, ఆకుల శ్రీనివాస్, పబ్బి నెడి శ్రీనివాస్,తదితరులు సమక్షంలో అందజేయగా కార్యక్రమంలో గ్రామ పెద్దలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, బారీ ఎత్తున పాల్గొన్నారు.



# మా ట్రస్ట్ ద్వారా పేదలను ఆదుకొంటాం:తాతపూడి నానిబాబు






**రాజమహేంద్రవరం, మార్చి11 (శ్రీ చక్ర) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండల పరిధిలో ఉన్న లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పసలపూడిలో ఉన్న రోగుల 49 కుటుంబాలకు కూరగాయలు, బియ్యం ఇతర నిత్యవసర కిరాణా సామాన్లు లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ తాతపూడి నానిబాబు పంపిణీ చేశారు పేదలకు సాయం చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని మేము చేసే చిన్న సాయం ద్వారా రోగులు కొద్దిరోజులైనా సంతోషంగా ఉంటారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నట్టు భవిష్యత్తులో ఇంకా చాలామందికి మా సంస్థ ద్వారా సాయం అందిస్తామని నాని బాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఎంపిటిసి బుల్లి ఏసు గ్రామ పెద్దలు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుమిల్లి గ్రామ ఇంచార్జి సర్పంచ్ గా ఉదయ భాస్కర్





**పెంటపాడు. మార్చి11 (శ్రీ చక్ర) :**

కోరుమిల్లి గ్రామ ఇంచార్జి సర్పంచ్ గా గారపాటి ఉదయ భాస్కర రావు సోమవారం ఉదయం గ్రామ సచివాలయం లో పదవి భాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా తాడే పల్లిగూడెం నియెజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జీ గారపాటి దుశ్శాలవాతో సత్కరించారు అభినందనలు తెలిపారు ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు గొర్రెల శ్రీధర్,పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి,కిలపర్తి వెంకట్రావు,పసల కొండ, గంధం సతీష్, ముప్పిడి రమేష్ సమిప గ్రామాల నుంచి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గోన్ని పూలమాలలు తో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గారపాటి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా త్రాగు నీరు సమస్య ఎదుర్కొంటున్నారని గ్రామస్తుల సహయ సహకారంతో శుద్ధి చేసిన త్రాగు నీరు అందచేస్తానని తెలిపారు గ్రామస్తులు ఏకగ్రీవంగా పాలక వర్గాన్నికి ఎంపిక చేసుకొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## శంకుస్థాపన కార్యక్రమంలో

# వెంకన్న బాబు




**ద్వారకాతిరుమల, మార్చి11 (శ్రీ చక్ర) :**

మండలం రాజుపాలెం గ్రామంలో చర్చి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ద్వారకాతిరుమల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు ముఖ్య అతిథిగా శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన యువనేత వెంకన్న బాబుకి పూల బొకేతో స్వాగతం పలికిన రాజుపాలెం మహిళలు అనంతరం చర్చి శంకుస్థాపన చేసి కొబ్బరికాయలు కొట్టి నిర్వహించి యువనేత వెంకన్న బాబు మాట్లాడుతూ చర్చి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యి బాగా అభివృద్ధి చెందాలని దేవుణ్ణి కోరుకున్నాను అని అన్నారు. అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వమే మళ్ళీ రావాలని మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు పొందాలని అలాగే మన గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన రాష్ట్ర హోం మరియు విపత్తుల శాఖ మంత్రి తానేటి వనితమ్మ నురానున్న ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం గ్రామ సర్పంచ్ దేవరపల్లి దేవి. రాయుడు బాబు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు దప్పసాని రాంబాబు కార్యకర్తలు చర్చి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్క,చెల్లెమ్మలే ప్రచార సారధులు





- గూడెం నియోజకవర్గాన్ని దుష్టశక్తుల నుండి కాపాడుకుందాం
- వైయస్సార్ చేయూత సభలో డిప్యూటీ సీఎం కొట్టు

**తాడేపల్లిగూడెం, మార్చి11 (శ్రీ చక్ర) :**

వైకాపా ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించిన ప్రతి అక్క, చెల్లెమ్మ రేపు జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరపున, తన తరపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రచార సారధులని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బలుసులమ్మ గుడి వద్ద సోమవారం సాయంత్రం జరిగిన వైయస్సార్ చేయూత లబ్ధిదారుల నియోజకవర్గం స్థాయి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత నాలుగు సంవత్సరాలు పది నెలలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధిని సాధించింది అన్నారు. మహిళ చేతికి ఇచ్చే ప్రతి రూపాయి సద్వినియోగమై ఆ కుటుంబానికి ఉపయోగపడుతుందని సీఎం జగన్ గట్టిగా నమ్మి సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారు అన్నారు. ఈ విధంగా ప్రతి కుటుంబంలోని ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించి మహిళా సాధికారతకు దోహదపడిందన్నారు. తన పిల్లలను చదివించుకోవడానికి అమ్మ ఒడి, డ్వాక్రా రుణ మాఫీ చేస్తూ వైయస్సార్ ఆసరా, 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వైయస్సార్ చేయూత... ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా సీఎం జగన్ అక్క, చెల్లెమ్మలకు ఆర్థికంగా ఎంతో చేయూత నిచ్చారన్నారు. పథకాల ద్వారా ఆర్థిక లబ్ధి పొందిన ప్రతి అక్క, చెల్లెమ్మ తన కుటుంబంలో వారితో పాటు ఇరుగుపొరుగు వారికి, బంధువులకు, చుట్టుపక్కల పదిమందికి చెప్పి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించేలా ప్రచార సారథులుగా పని చేయాలని మంత్రి కొట్టు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ఈ పథకాలు అమలు అవుతాయని ప్రతి మహిళ పదిమందికి చాటి చెప్పాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే ఈ పథకాలు కొనసాగుతాయని, మన కుటుంబాలు బాగుపడతాయని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో అయినా, ఏ ముఖ్యమంత్రి అయిన మహిళలకు ఆర్థిక లబ్ధి చేకూర్చిన వారు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. ఆర్థిక స్వావలంబన తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని సీఎం జగన్ చేసి నిరూపించారు అన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతా 14 నెలలపాటు 3648 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వారి కష్ట నష్టాలను స్వయంగా చూసి అడిగి తెలుసుకున్నారు అన్నారు. మహిళల కష్టాలు తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి ఖాతాలోనే నేరుగా లక్షల రూపాయిలు జమ చేశారు అన్నారు. నేడు ప్రతి మహిళ జగనన్న సంక్షేమ పథకాలతో ఆర్థికంగా బలపడి గర్వంగా జీవిస్తుంది అన్నారు. తన కుటుంబానికి తాను ఎంతో అండగా ఉండగలుగుతుందన్నారు. మహిళలకు అటువంటి గౌరవం తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. 45 నుంచి 60 సంవత్సరాలు లోపు మహిళలకు వైయస్సార్ చేయూత కింద ప్రతి సంవత్సరం 18,500 ఆర్థిక సహాయం అందజేస్తానని సీఎం జగన్ చెబితే ఎక్కడి నుంచి తీసుకొచ్చి ఇస్తావ్ అంటూ చంద్రబాబు అవహేళనగా మాట్లాడాడని మంత్రి కొట్టు గుర్తు చేశారు. కానీ నేడు వరుసగా నాలుగేళ్లు సీఎం జగన్ వైయస్సార్ చేయూతని అమలు చేసి చూపించారన్నారు. దీనికి చంద్రబాబు ఏమి సమాధానం చెప్తాడని ఆయన నిలదీశారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మరోసారి ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడని గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒక మహిళకు ఆర్థికంగా చేయూతనిస్తే అ కుటుంబం బాగుపడుతుందని తద్వారా సమాజం బాగుపడుతుందని సీఎం జగన్ గట్టిగా నమ్ముతారు అన్నారు. 2014 ఎన్నికల్లోను టిడిపి, జనసేన, బిజెపి కలిసి వచ్చాయని అప్పుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని మంత్రి కొట్టు ప్రశ్నించారు. డ్వాక్రా రుణాలు, పంట రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి చేయకుండా రైతులను, మహిళలను చంద్రబాబు మోసం చేసాడని ధ్వజమెత్తారు. ఆ మూడు పార్టీలు కలిసి మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నాయని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మీరు ఇష్టం వచ్చినప్పుడు కలవడానికి, ఇష్టం లేనప్పుడు విడిపోతే చూస్తూ ఊరుకోవడానికి ప్రజలు ఏమైనా అమాయకులు అనుకుంటున్నారా అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసలు మీరు నాడు ఎందుకు కలిశారు, మధ్యలో ఎందుకు విడిపోయారు, మళ్ళీ ఇప్పుడు ఎందుకు కలుస్తున్నారు సూటిగా సమాధానం ఇవ్వాలని మంత్రి కొట్టు డిమాండ్ చేశారు. ఈ మూడు పార్టీలు కలిసి 2004లో ఇచ్చిన హామీలు ఏమైపోయాయని ప్రజలు గట్టిగా నిలదీయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. మీ పొత్తుల డ్రామాలను ప్రజలు పసిగడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీరు, సచివాలయ వ్యవస్థలతో సంక్షేమం మన నట్టింటికి వచ్చింది అన్నారు.

జగన్ ప్రభుత్వం వల్ల ప్రతి కుటుంబానికి ఏ మంచి జరిగిందో ఎంత ఉపయోగముందో మహిళలకు బాగా తెలుసునని, వారే రేపు ఎన్నికల్లో ప్రచార సారథులుగా పనిచేసి ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని దుష్టశక్తుల నుంచి కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రౌడీలు, గుండాలు, సెటిల్మెంట్ గ్యాంగులు అడ్డదారిలో డబ్బు సంపాదించి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని అలాంటి వారిని తిప్పి కొట్టాలన్నారు. మనం అప్రమత్తంగా లేకపోతే అరాచక శక్తులు చెలరేగిపోతాయని, మళ్లీ గుండాయిజం, రౌడీయిజం పెట్రేగిపోతుందని, సెటిల్మెంట్ గ్యాంగులు దందాలు చేస్తాయని, పేకాట క్లబ్బులతో కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమవుతాయని మంత్రి కొట్టు హెచ్చరించారు. కాబట్టి రేపు జరగబోయే ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి కొనసాగడానికి, తాడేపల్లిగూడెంలో ప్రశాంతమైన వాతావరణానికి, అందరూ ధైర్యంగా జీవించడానికి, మహిళలు స్వేచ్ఛగా, ధైర్యంగా బయటకు రావడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తద్వారా అక్కడ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఇక్కడ ఎమ్మెల్యేగా తనను అక్కా చెల్లెమ్మలు నిండు మనసుతో మరోసారి ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని టౌన్, రూరల్, పెంటపాడు మండలాలకు చెందిన 10, 696 మంది లబ్ధిదారులైన మహిళలకు ఆర్థిక లబ్ధి చేకూరుస్తూ వైయస్సార్ చేయూత కింద రూ 20.06 కోట్లు చెక్కును మంత్రి కొట్టు చేతులు మీదుగా అందజేశారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ కార్యక్రమం నిర్వాహకులుగా వ్యవహరించారు. ఇంకా ఈ సభలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బోలెమ్ రామలక్ష్మి, పెంటపాడు మండలం మహిళా ప్రెసిడెంట్ భావన ధాన్యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పచ్చిమట్ల సావిత్రి తదితరులు ప్రసంగించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, దర్శిపర్రు సొసైటీ ప్రెసిడెంట్ గుండుమోగుల సాంబయ్య, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ బొద్దాని విజయలక్ష్మి శ్రీనివాస్, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సంపత్రావు కృష్ణారావు, పెంటపాడు మండలం జేసిఎస్ కన్వీనర్ మైలవరపు పెదబాబు, పెద్ద తాడేపల్లి సొసైటీ చైర్మన్ పరిమి తులసీదాస్, కారింకి వీర్రాజు, జగన్నాథపురం సర్పంచ్ ఉంగ్రాజవరపు చంద్రిక, కే పెంటపాడు ఎంపీటీసీ పొట్ల ఏడుకొండలు, ఇంకా పలువురు సొసైటీల చైర్మన్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డులు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు. వైయస్సార్ చేయూత లబ్ధిదారులైన 45 నుండి 60 సంవత్సరాలు లోపు వయసు కలిగిన మహిళలు వేలాదిమంది హాజరయ్యారు.

# జనసేన పల్లెపోరు





**తాడేపల్లిగూడెం, మార్చి11 (శ్రీ చక్ర) :**

తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో జనసేన పల్లెపోరు కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ రామన్నగూడెం గ్రామంలో ఉమ్మడి తెలుగుదేశం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ,గత పాలకుల యొక్క పరిపాలన తీరును ఎండగట్టినారూ. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి జడ్పీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు మరియు ముళ్ళపూడి కృష్ణమోహన్ నాయకత్వంలో యువ నాయకులు మద్దిపాడు ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగింది. రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా గెలుపొస్తే పాడైపోయిన మంచినీటి చెరువు అభివృద్ధి చేయటం దానితోపాటు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ వేస్తాము. అని ఆమె ఇవ్వడం జరిగింది. ఈ గ్రామానికి సంబంధించి తొమ్మిది కోట్ల రూపాయలతో ఎంపీ నిధులతో అభివృద్ధి చేశా, అధికారంలో లేనప్పటికీ మా సేవ చేయడం మాత్రం మానలేదు అది మా నిబద్ధత గతంలో నేను కూడా తెలుగుదేశం పార్టీలో పనిచేసిన దాఖలాలు ఉన్నాయి కాబట్టి అభివృద్ధిని మర్చిపోకుండా ఈ తొమ్మిది కోట్ల రూపాయలతో గ్రామాభివృద్ధికి పాటుపడ్డాము గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునర్దీకరణ చేపడతాం. ఇప్పుడున్న పార్టీ కేవలం ప్రజలకు ఎంతో కొంత అమౌంట్ ఇచ్చి అభివృద్ధిని తుంగలో తొక్కి పబ్బం గడుపుకుంటుంది.. ప్రజల చేతుల్లో ఎంతో కొంత అమౌంట్ జమచేసి దాన్ని సంక్షేమాన్ని అభివృద్ధి గా చూపించుకుంటుంది. రానున్న రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీల అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుని మన భావితరాలకు అందించే దిశగా ఓటు వేసి గెలిపించాలని బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన వాసు దేవర రెడ్డి



**సంగం, మార్చి 11 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసు దేవర రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. మేకపాటి కుటుంబ సభ్యులకు అత్యున్నత సన్నిహితుడైన వాసుదేవ రెడ్డి ఎట్టకేలకు పార్టీ మారడం ఆ పార్టీ నాయకుల్లో అలసడి మొదలైందనే చెప్పవచ్చును. కొంతకాలంగా వాసుదేవ రెడ్డి పై మేకపాటి విక్రమ్ రెడ్డి అసహనం వ్యక్తం చేశాడని దీంతో వాసుదేవ రెడ్డి పార్టీ మారినట్లు సమాచారం తెలుస్తుంది. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పటి నుంచి ఆ పార్టీ కుటుంబ సభ్యులతోనే కొనసాగుతూ రావడం జరిగింది. ఇటీవల మేకపాటి రాజమోహన్ రెడ్డి ఎంపీగా కొనసాగిన సమయంలో పార్టీకి ఎన్నో సేవలు అందించటం జరిగింది అనంతరం మాజీ మంత్రివర్యులు మేకపాటి గౌతంరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం లో కొనసాగిన సమయంలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించారని కూడా సమాచారం తెలుస్తుంది. అనంతరం మేకపాటి విక్రం రెడ్డి వచ్చిన సమయంలో కూడా ఆయన సేవలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అంకితం అన్నట్లుగా కొనసాగుతూ వచ్చారు ఇటీవల కాలంలో అసహనం వ్యక్తం చేస్తున్నారని వాసు దేవర రెడ్డి తన అనుచరులతో అన్ని సార్లు చెప్పినట్లు సమాచారం తెలుస్తుంది ఏటికేలకు పార్టీలో తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే అలజడి మొదలైంది. విక్రమ్ రెడ్డి కేవలం ఒకరిని దగ్గరకు చేరదీయడంతో నలుగురు దూరం అవుతున్న సంగతి ఇప్పటికైనా గ్రహిస్తే బాగుంటుందని రాజకీయ నాయకులు భావిస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లినేనికి కాకర్ల ఘన సన్మానం..!

- టీడీపీ జాతీయ ఉపాధ్యక్ష పదవి రావడం పట్ల కాకర్ల హర్షం..!
- రాజకీయ అనుభవాన్ని జోడించి ముందుకు నడిపించాలని కోరిన కాకర్ల సురేష్..!
- నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవడమే మనందర ధ్యేయం..!
- నియోజకవర్గ టిడిపి ఆత్మీయ సమావేశంలో బొల్లినేని వెంకట రామారావు..!

**నెల్లూరు నెల్లూరు బ్యూరో, మార్చి 11 (శ్రీచక్ర) :**

ఉదయగిరి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ను నెల్లూరులోని అతిథి గ్రౌండ్ హోటల్ నందు సోమవారం నాడు ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మీ రాజకీయ అనుభవాన్ని జోడించి నన్ను గెలిపించాలని కాకర్ల సురేష్ కోరారు. నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో నిర్వహించగా, నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన మండల కన్వీనర్ లు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు కు జాతీయ స్థాయిలో పదవి రావడం పట్ల నాయకుల్లో ఆనందం వెల్లువెరిసింది. నాయకులందరూ బొల్లినేని వెంకట రామారావు శుభాకాంక్షలు తెలియజేసి బొకేలు అందజేశారు. గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గౌరవస్థానం ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రతి కార్యకర్త నాయకులు వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం లో కాకర్ల సురేష్ గెలిపించుకొని చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఎన్నికల వ్యూహాన్ని నాయకులు రచించాలన్నారు. వైసిపి పార్టీని తుధ ముట్టించేందుకు టిడిపి కార్యకర్తలు నాయకులు కంకణ బదులుగా ఉండాలన్నారు. లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమవుతుందన్నారు. కనుక విభేదాలను పక్కనపెట్టి విజయం సాధించి గిరిపై తెలుగుదేశం జెండాను ఎగరవేసి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకొని రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మాజీ ఏఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీకుర్తి రవీంద్రబాబు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దంతులూరు వెంకటేశ్వరరావు, యారం కృష్ణయ్య, కొండాపురం మండల కన్వీనర్ ఓంకారం ఉదయగిరి కన్వీనర్ బయన్న వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కోడూరు నాగిరెడ్డి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకున్న 14వవార్డ్ కౌన్సిలర్ ఆరి శంకరయ్య





**వెంకటగిరి, మార్చి 11(శ్రీచక్ర) :**

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని సుదర్శన్ నగర్ లో ఉన్న 8వ సచివాలయంలో 14 వ వార్డు కౌన్సిలర్ అరి శంకరయ్య ఆధ్వర్యంలో లో ప్రజల సమస్యలపై స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆరి శంకరయ్య మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలను గూర్చి అర్జీ లు స్వీకరించారు ఈ సందర్భంగా 14 15 వార్డుల వాలంటరీలకి ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను గూర్చి తెలుసుకొని తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. సచివాలయం సిబ్బందితో మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచే విధంగా పెండింగ్లో ఉన్న నీటి పన్నులు ఇంటి పన్నులను త్వరితగతిన కట్టే విధంగా ప్రజలను ప్రోత్సహించి మన మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా జరగబోయే ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలి అన్నారు. ఎన్నికలలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ శ్రమించి వైఎస్ఆర్సిపి సైనికుల పనిచేసే నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం





**వరదయ్యపాలెం,మార్చి 11,(శ్రీచక్ర) :**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వరదయ్యపాలెం మండలంలో గిరిజన కాలనీలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేద్దాం ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిద్దాం అను నినాదంతో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకెళుతున్నట్టు ఎంటెక్ బాబు తెలిపారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రతి పేదవారికి ప్రతినెల 5000 రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రచారం చేస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావహులు ఎంటెక్ బాబు మరియు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే గౌస్ మొహిద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. నటుడు, దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూశారు. గత కొద్ది రోజులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. తెలుగులో సుమంత్ హీరోగా నటించిన 'సత్యం'తో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ మూవీ ఇద్దరి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. సూర్యకిరణ్ 'మాస్టర్' సురేష్ పేరుతో 200లకు పైగా చిత్రాల్లో బాల నటుడిగా చేశారు. ఆ తర్వాత సహాయ నటుడిగానూ పలు చిత్రాల్లో కనిపించారు. బాలనటుడిగా, సహాయ నటుడిగా నటించారు. 'సత్యం' తర్వాత 'ధన 51', 'బ్రహ్మాస్త్రం', 'రాజు భాయ్', 'చాప్టర్-6' చిత్రాలకు దర్శకత్వం వహించారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే ఈ చేయూత పథకం


**సమన్వయ కర్త మేరిగ మురళీధర్ వెల్లడి**

**గూడూరు, మార్చి 11(శ్రీచక్ర) :**

మేజర్ న్యూస్. పట్టణ సమీపంలోని సాయినగర్ లో ఏర్పాటై ఉన్న .సీఆర్ రెడ్డి కల్యాణ మండపంలో సోమవారం వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైకాపా నియోజక వర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.వారికిస్థానికమహిళలు,నాయకులు ఘన స్వాగతం పలికారు.అక్కడ లబ్దిదారులు ఏర్పాటు స్టాల్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి వారు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పార్టీ నియోజక వర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ మాట్లాడుతూ. 45 ఏళ్ల నుంచి 60 సంవత్సరాల వరకు వయసు కలిగిన మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకే. ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ చేయూత పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం 18 .750 చొప్పున. నాలుగు సంవత్సరాలలో ప్రతి మహిళకు 75 వేల రూపాయలు ఆర్థిక సాయం అందేలా ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది అన్నారు. తద్వారా వచ్చిన నగదును కిరాణా వ్యాపారం. బట్టలు వ్యాపారం. పాడి పరిశ్రమ. గొర్రెలు. మేకల పెంపకం. వంటి కార్యక్రమాలకి ఆ నగదును వినియోగించుకొని కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి ఆసరాగా ఉంటుందన్నారు. గూడూరు మండలంలోని 17 పంచాయతీలకు సంబంధించి మొదటి విడత.5 కోట్ల 6 లక్షలు. రెండో విడత 6 కోట్ల 94 లక్షలు. మూడో విడత 6. కోట్ల 96 లక్షలు. నాలుగో విడత 6 కోట్ల 99 లక్షలు రూపాయలు ఖాతాలో జమచేయడంజరిగిందన్నారు. గూడూరు మండలంలో 2 952గ్రూపులకు చేయూతలబ్ధిచేకూరిందిఅన్నారు. పేదరికాన్ని గౌరవించే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగు జాడల్లో ఆయన తనయుడు నడుస్తున్నారని తెలిపారు. మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నా రన్నారు.చంద్రబాబు ఇచ్చిన హామీలను మరిచారని ఆయన వివరించారు.స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ.ఇప్పటి రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.అర్హత ఉన్న వారందరికీ ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని,కొందరికే పథకాలు అమలు చేసేవారని పేర్కొన్నారు.వైకాపా హయాంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ అవుతోందని,ఇది సీఎం జగన్ మార్క్ అని దేవసేనమ్మ వివరించారు.అనంతరం అతిధులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు మల్లు విజయకుమార్ రెడ్డి,ఎంపిపి గురవయ్య, జడ్పీటీసీ సభ్యురాలు యామిని,నాయకులు శ్రీనివాసులు రెడ్డి,మహేంద్రరెడ్డి,సురేష్ రెడ్డి, సాయి,తదితరులు పాల్గొన్నారు.




# ఆర్మీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్





**వెంకటగిరి, మార్చి 11(శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలో ఆర్మీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వెంకటగిరి పట్టణంలో సెంట్రల్ ఆర్మీ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంగమేశ్వర రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రాజకీయ పార్టీల ప్రలోభాలు ప్రజలు లొంగకుండా ప్రతి ఒక్కరూ స్వతంత్రంగా ఓటు హక్కు నిర్వహించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేలా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని క్రాస్ రోడ్డు నుంచి త్రిభుని థియేటర్ మీదిగా కాసిపేటకోడలి, ఎమ్మార్ ఆఫీస్ కోడలి, పాత బస్టాండు, మార్కెట్ రోడ్డు నుంచి రాజా వీధి మీదుగా వెంకటగిరి పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎస్సై సుధాకర్ రెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పుష్ప-2 సినిమా కోసం విశాఖకు అల్లు అర్జున్

**భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు**

అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్ కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**